# పరాజితుడు




మనిషి పరాజితుడు కావడానికి పిరికితనం, చేతకానితనం కారణాలు కావు. సమర్థత వుండీ ఏమీచేయలేని నిస్సహాయత మనసును బలహీన పరుస్తుంది. హృదయంలో ఆవేదన వుండీ, మానసికంగా శక్తి లేనివాడు ఎప్పుడు పరాజితుడే అవుతాడు. సమాజ విషభుజంగాల మధ్య సంచరించే మనిషికి మంచితనం ఒక శాపం.

"రామం మరణించాడట!" పిడుగు పడ్డట్టనిపించింది రాజ్‌కు. పక్కనే ఉన్న ఫోన్ అందుకున్నాడు. చేయి వణుకుతూ ఉంది. నెంబరు తిప్పాడు. "రంగనాథ్ స్పీకింగ్. రామం మరణించాడట్ట." చెప్పలేక చెప్పాడు రాజ్. "మై గాడ్" అంటూ ఫోను పెట్టేసి, "నిర్మలా, జయా! రామం మరణించాడట. బయలుదేరండి" అంటూ ఆఫీసుకి ఎదురుగా వచ్చిన బస్సు అందుకొని పరిగెత్తాడు రంగనాథం.

• • •

రామం, రాజ్ ఒకే ఆఫీసులో పనిచేస్తున్నారు. వారిద్దర్నీ చూస్తే అందరికీ సంతోషంకన్నా ఈర్ష్య ఎక్కువ. కారణం వారు చాలా సన్నిహితంగా మెసలడం. అది నచ్చనివారిలో ప్రథముడు వారి ఆఫీసర్. వచ్చిన కొత్తలో రామం అంటే అభిమానంగా ఉండేవాడే. కాని కొన్ని చెప్పుడుమాటలు విని మారిపోయాడు. రోజు ఉదయం అవగానే ఎప్పుడు సాయంకాలం అవుతుందా, ఎప్పుడు ఆఫీసునుంచి విడుదల అవుతామా —అనే చింతలో ఉండేవారు రామం, రాజ్ ఇద్దరూను.

• • •

ఈ పరిస్థితులలో రాజ్ వల్ల పరిచయమయ్యాడు రంగనాథం. ఆయన దగ్గిరగా ఉన్న కొండల్లో పనిచేస్తున్నారు. అక్కడే శాంతివనంలో నివసిస్తున్నారు. అక్కడ మాట్లాడేదానికికూడా ఎవరూ దొరకరు. ఎందుకంటే వీరికి తెలుగుతప్ప ఇంకేమీ రాదు. చుట్టుపక్కలవారికి మలయాళం తప్ప ఇంకేమీ రాదు. అందువల్ల సహజంగా మాటకారి అయిన రామం పరిచయం రంగనాథంతో గాఢంగా మారి, ప్రతి శనివారం సాయంత్రం రామం శాంతివనం వెళ్ళి, ఆదివారం గడిపి, సోమవారం ఉదయం రావడం వరకూ వచ్చింది. వారు వెల కొకసారో, పదిహేను రోజుల కొకసారో వచ్చి రాజ్ ఇంట్లో ఉండిపోయేవారు.

• • •

అంతా ముగిసిపోయింది. ఆత్మహత్య చేసుకొన్న రామాన్ని తలుచుకొంటూ దుఃఖిస్తూ కూర్చున్నాడు రాజ్. "సార్, పోస్టులో ఇవాళ ఈ ఉత్తరం, ఈ పాకెట్టు వచ్చాయి, సార్." ఇచ్చాడు ప్యూను. పాకెట్టు తెరిచాడు. డైరీ. పైన 'రామ చంద్రరావు' పేరు

---

శ్రీవత్స

( 35 వ పేజీ తరువాయి)

అరుద్ధామనిపించింది. కాని సభ్యత అడ్డు వచ్చింది. ఆ తరవాత జానకిని గురించి ఎన్నెన్నో అనుకున్నారు.

ఆగష్టు 5: జీవితంలో మరో దెబ్బ—ప్రాణానికి ప్రాణం అయిన రాజ్ ట్రాన్స్‌ఫర్ కావటం. "ఇక రాము మామూలు మనిషి కాలేడు. రాజ్ వెళ్ళిపోయాడుగా, పాపం!" ఎవరో వ్యంగ్యంతోకూడిన సానుభూతి చూపారు. నాకు చాలా దుఃఖం వేసింది.

సెప్టెంబర్ 3: ఈ రోజు ఇన్‌షర్టు వేసుకొని ఆఫీసుకెళ్లాను. చాలా రోజుల తరవాత ఇన్‌షర్ట్ చేయడంవల్ల కొత్తగా ఉంది. జయావాళ్లు నా కోసం వచ్చి వెళ్లారని తెలిసింది. "ఓహో! అందుకనే కాబోలు ఈ డ్రెస్సింగ్." శర్మ వ్యంగ్యపు పలుకులు నా గుండెల్లో బాకుల్లా గుచ్చుకున్నాయి.

అక్టోబర్ 4: ఇవాళ హైదరాబాద్‌కు నన్ను ట్రాన్స్‌ఫర్ చేసినట్లు ఆర్డరు అందింది. వీడ్కోలు సమయంలో అందరూ నన్ను పొగిడారు. వారి మాట లలో నే నేదో అధఃపాతాళానికి దిగజారినట్లు సానుభూతి ధ్వనించింది. వారు జీవితంలో ఇక ఎవరినీ విమర్శించ కుండా ఉండేట్టు జవాబిచ్చాను. వారు కిమ్మనలేదు.

అక్టోబర్ 10: హైదరాబాద్‌కు బయలుదేరాను. ట్రెయిను పోతూంది. ఆలోచించసాగాను. ఇంట్లో కరువైన ఆప్యాయత, ఆఫీసులో వెక్కిరింతలు, జయా వాళ్ల నిరాదరణ, జానకి జీవితం—హృదయాన్ని చిత్రవధ చేస్తున్నాయి. పోనీ, హైదరాబాదులో ఉంటే మనస్సు కుదుటపడుతుందేమో. నిద్రలోకి జారుతున్నాను.

అక్టోబర్ 28: ఆశ అడియాశ అయింది. నేను ఇక్కడకూడా ప్రశాంతంగా ఉండటం ఆ దేవునికి ఇష్టం లేదు. నేను ఆ అమ్మాయికోసం శాంతివనం తిరుమ వెళ్లేవాడినన్నీ, జానకికీ, నాకు ముందేదో సంబంధముందని నా రాకకు ముందే ఇక్కడికి పుకార్లు చేరాయి. నాకు దగ్గిరగా ఉన్న ఒకరిద్దరు నన్నదే అడిగారు. మా అన్న అదే విషయం ఉత్తరం వ్రాశాడు. 'భగవాన్, ఏమిటీ పరీక్ష? ఇక్కడయినా నన్ను ప్రశాంతంగా ఉండనీయవా?'

నవంబర్ 7: రాజ్ తిరుపతి వచ్చాడట. రంగనాథం గారు ఆదిలాబాద్ ట్రాన్స్‌ఫర్ అయారట. పోనీలే. నన్ను గురించి వారికి తెలియకపోవడమే మంచిది.

డిసెంబర్ 6: ఏమో ఈ రోజు గుండెల్లో బాధగా ఉంది. కుంటలు బయలుదేరాయి. డాక్టర్ దగ్గిరికి వెళ్లా. "మీ గుండె చాలా బలహీనంగా ఉంది. ఎక్కువగా దేనిని గురించి తీవ్రంగా ఆలోచించకండి. ఇదిగో, ఈ టాబ్లెట్లు తీసుకోండి. రోజు కొక్కటి చొప్పున వాడండి" అంటూ పది టాబ్లెట్లు ఇచ్చారు. "ఇంకొక్క విషయం. ఒక్కొక్కటి మాత్రమే మింగాలి. ఎక్కువ తింటే చాలా ప్రమాదం." హెచ్చరించారు డాక్టర్.

డిసెంబర్ 25: ఇంట్లో చెల్లాయిలకు పెళ్లిళ్లు అయ్యాయి. గుండెల్లో నొప్పి తగ్గింది. సినిమాలో లతతో పరిచయమయింది. వారి నాన్న నడిగి మా వివాహానికి అనుమతి తీసుకొన్నాం. ఇక పదిహేను రోజులలోగానే పెళ్లి.

డిసెంబర్ 31: జీవితంలో కడపటి దెబ్బ. మా ఆఫీసునుంచి హైదరాబాద్‌కు డిప్యుటేషన్ వచ్చిన నారాయణ లతవాళ్ల నాన్నతో నాకు, జయకూ, జానకికీ ఉన్న పరిచయం గోరంతలు కొండంతలుగా చెప్పాడట. "మంచివాడనుకొన్నా, ఇంత లోఫరనుకో లేదు" అన్నారు లత నాన్న. "గెటౌట్. డోన్ట్ షో మీ యువర్ ఫేస్." అవమానంగా అని వెళ్లిపోయింది లత. ఇంటికి దూరమయ్యాను. ఆఫీసులో అందరి అవ హేళనకు గురి అయ్యాను. అభిమానం, ఆప్యాయతలకు నోచుకోలేకపోయాను. ప్రేమించిన పడతి చేతిలో అవమానం పాలయ్యాను. వీటని భరించటంకన్న మరణం మేలనిపించింది. ఇంక భరించలేను. టాబ్లెట్లు గుర్తు వచ్చాయి. వాటిని వేసుకొనే ముందు నీకీ ఉత్తరం వ్రాస్తున్నా.

చెప్పు, రాజ్. నే నిలా కావటానికి కారణం ఎవరు? నాలో నేనే తర్కించుకొన్నా. ఈ సంఘమా? జయావాళ్ల నిరాదరణా? ఇంటా బయటా కరువైన ఆప్యాయతా? లేక అన్యాయాపరుల నిందాలాపాలా? ఇవన్నీ కాక లత చేతిలో పరాభవమా? ఏదీ నిర్ణయించలేని అశక్తుణ్ణి అయ్యాను. టాబ్లెట్లు వేసుకొన్నా. చాలా చేదుగా ఉన్నాయి. క్షమించు, రాజ్! రంగనాథంగారికి, నిర్మల గారికి నా తుది వందనాలు అందజేయి. మరో జన్మలో వారికి కృతజ్ఞత చూపుకొంటా. మరిచిపోయా... అందరూ అనుకొన్నట్టు, అన్నట్టు నేను జయను ప్రేమించా. కాని సోదరిగా మాత్రమే!

నన్ను మరిచిపోవు కదూ, రాజ్. అబ్బా, చాలా బాధగా ఉంది. ఏమో మైకంగా ఉంది. వ్రాయలేకపోతున్నా. ఈ మిత్రుడు ఎప్పుడయినా జ్ఞప్తికి వస్తే ఒక్క కన్నీటి చుక్క వదులు, రాజ్.

* * *

డైరీ మూశాడు రాజ్. కళ్లలోనుండి అశ్రువులు ఏకధారగా ప్రవహిస్తున్నాయి. కళ్లు తుడుచుకొన్నాడు రాజ్. 'పిరికివాడు. కాదు, చేతకానివాడు. కాదు, ఏమీ చేయలేనివాడు. పరాజితుడు.' దీర్ఘంగా నిశ్వసించాడు రాజ్. మిలమిల మెరిసే నీలాకాశంలో దూరంగా టక్కుమంటూ ఓ చుక్క రాలిపోయింది! ★

## స్నేహం

ఒకరితో స్నేహం చేసేటప్పుడు నెమ్మదిగా ప్రారంభించడం మంచిది. స్నేహం కలిసిన తరవాత సుస్థిరత అలవరుచుకో! మరి విడిచిపెట్టకు.

—సోక్రటీస్

* * * *

## మద్యపానం

మనస్సు నిర్మలంగా, శరీరం ఆరోగ్యంగా ఉండాలనుకుంటే తాగుడుమాట తలపెట్టకు!

—సిడ్నీ స్మిత్



'ఆటోమేషన్' ప్రవేశ పెట్టడం మూలంగా పనివారికి పనిలేకుండా పోయే అవకాశం ఉంది. ఒక పారిశ్రామిక సంస్థలో ఒకరు తన ఉద్యోగం పోతుందేమోనని మహా భయ పడుతున్నారు.

ఆ సంస్థ అధిపతి అతణ్ణి పిలిచి ఇలా అన్నాడు:

"నీ ఉద్యోగం పోతుందని భయపడకు. పని ఏమీ చెయ్యని యంత్రాన్ని ఇంకా ఎవరూ కనిపెట్టలేదు."

సైన్యాధికారి రవి యువకుడు. సైన్యానికి చెందిన ఆస్పత్రిలో ఉన్నాడు.

రవిని చూడడానికి వచ్చింది విమల. వీలులేదంది సిస్టర్ కమల.

"అయ్యో! ఎలా మరి? చూడకుండా ఎలా పోను!" అని వాపోయింది విమల.

"రవికి మీరు ఏమౌతా రండీ?" అని అడిగింది కమల.

"చెల్లెల్నండి."

"అలాగా! ఆశ్చర్యంగా ఉంది ఇంతవరకు మిమ్మల్ని ఎప్పుడూ కలుసుకోకపోవడం. నేను కూడా ఆయన చెల్లెలినే మరి!" అంది సిస్టర్ కమల.

